జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 27 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం

- 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు
- 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడి
- ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గింది




## షాకిచ్చిన ట్రంప్.. సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం




## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

- 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు
- ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయి

### రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే

# తోక కట్ చేస్తాం

- గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టం
- లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశాం
- రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ
- రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదు
- ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశాం




**గుంటూరు**

రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే - మిగతా3లో



### ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై

## ప్రత్యేక దృష్టి

- భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయి
- ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడి
- రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తాం

## మోదీ విజన్, చంద్రబాబు ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి

టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించాం

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోంది

చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించాం

**విజయవాడ**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి - మిగతా3లో





## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు?

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం
- ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టత
- 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు

### బాబూ.. 9,000 కోట్ల అప్పు కోసం..

## 1,91,000 కోట్ల గనుల తాకట్టు

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- 'చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు
- చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది
- ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు
- రూ. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు



**తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులు చేయడంపై వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు.. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని తెలిపారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి? అని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్వీట్టర్ - మిగతా3లో

## కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్

- రూ.1622 కోట్లతో కూల్ డ్రింక్స్ తయారీ!
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం
- శీతలపానీయాలు, జ్యూస్‌ల తయారీ యూనిట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1200 మంది స్థానికులకు ఉపాధి
- 80 ఎకరాల భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం




## సింధు జలాల కోసం పాక్ విన్నపాలు

- భారత్ వైఖరిలో మార్పు ఉండబోదన్న సీఆర్ పాటిల్
- సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్
- నీటికి కటకటలాడుతున్న పాక్
- సింధు జలాల ఒప్పందం పునరుద్ధరించాలంటూ భారత్ లకు లేఖలు
- పాక్ ఎన్ని లేఖలు రాసినా పట్టించుకోబోమన్న సీఆర్ పాటిల్






### వాయవ్య బంగాళాఖాతంలో

## అల్పపీడనం

- ఏపీకి వర్ష సూచన
- ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో కేంద్రీకృతం
- శుక్రవారం నుంచి ఏపీలోని అన్ని జిల్లాల్లో వర్షాలు
- నాలుగు రోజుల పాటు పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వానలు
- గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా

- ఐఎస్ఎస్ నుంచి భారత్‌కు ప్రత్యేక సందేశం!
- యాక్సియం-4 మిషన్‌లో ఐఎస్ఎస్‌కు చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా
- 28 గంటల ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రంలోకి అడుగు
- అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యక్తిగా శుభాంశు ఘనత
- ఐఎస్ఎస్ నుంచి భారతీయులకు శుభాకాంక్షలు, అనుభవాల వెల్లడి



## తిరుమల నేపథ్యంలో గేమింగ్ యాప్



- స్పందించిన టీటీడీ
- తిరుమల యాత్రపై రోబ్లాక్స్ సంస్థ రూపొందించిన గేమింగ్ యాప్‌పై దుమారం
- భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆన్‌లైన్‌లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణ
- జనసేన నేత కిరణ్ రాయల్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఫిర్యాదు

**అమరావతి,**

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి యాత్రను ఆధారంగా చేసుకుని రూపొందించిన ఒక గేమింగ్ యాప్‌పై తీవ్ర వివాదం చెలరేగింది. రోబ్లాక్స్ అనే కంపెనీ, భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ, తిరుమల యాత్రను అనుకరించేలా ఒక గేమింగ్ యాప్‌ను సృష్టించిందని, దీని ద్వారా మోసాలకు పాల్పడుతోందని జనసేన నేత - మిగతా3లో

# షాకిచ్చిన ట్రంప్..
# సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

వాషింగ్టన్: వీసా అభ్యర్థులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. వీసా అప్లయి దారులు వారి సోషల్ మీడియా అకౌంట్ల వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది. లేదంటే సదరు అభ్యర్థుల వీసా క్యాన్సిల్ చేసే దిశగా చర్యలకు ఉపక్రమించారు. తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం అవుతుంది. ఉదాహారణకు నార్వేకు చెందిన 21ఏళ్ల మాడ్స్ మికెల్సెన్ అమెరికాలో పర్యాటించాలని అనుకున్నాడు. కానీ మాడ్స్ ఫోన్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బట్టతలతో ఉన్న మీమ్ ఫొటో ఉంది. అంతే ఆ ఫొటొ దెబ్బకు అమెరికాలో పర్యటించే అవకాశాన్ని కోల్పోయాడు. మాడ్స్ తరహాలో భారతీయులు సైతం అమెరికాలో అడుగుపెట్టేందుకు రానున్న రోజుల్లో మరింత గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కోనున్నారు. అందుకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తీసుకున్న నిర్ణయమే కారణం. ఇంతకి ఆ నిర్ణయం ఏంటని అనుకుంటున్నారా?. అమెరిక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వీసాల మంజూరుపై ఆంక్షల్ని మరింత కఠినతరం చేసింది. వీసాల మంజూరులో పారదర్శకతను పాటిస్తూ వీసా అభ్యర్థుల గుణగణాల్ని పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కొత్త వీసా నిబంధనల్ని అమల్లోకి తెచ్చింది.

**సోషల్ మీడియాతో తస్మాత్ జాగ్రత్త.. లేదంటే నో వీసా**

అమెరికా వెళ్లేందుకు వీసా అప్లయి చేసుకునే అభ్యర్థులు వారి ఐదేళ్లకు సంబంధించిన అన్నీ సోషల్ మీడియా అకౌంట్ల (సోషల్ మీడియా వెట్టింగ్) వివరాల్ని డీఎస్-160ఫారమ్‌లో బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఆ ఫారమ్‌లో వీసా కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సోషల్ మీడియా అకౌంట్స్ వివరాల్ని ఎవరైతే మీరు పొందే కన్ఫర్మేషన్ పేజీని ప్రింట్ తీసుకుని వీసా ఇంటర్వ్యూకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇప్పుడు అదే ఫారమ్‌లో అభ్యర్థులు వారి సోషల్ మీడియా వివరాల్ని పొందుపరచాల్సి ఉంటుంది. ఇమ్మిగ్రేషన్ అధికారులు మీ సోషల్ మీడియా అకౌంట్స్‌ను చెక్ చేస్తారు. అందులో ఏ మాత్రం తేడా అనిపించినా వీసా ఇవ్వరు.






**అంతర్జాతీయ విద్యార్థులపై ఆంక్షలు విధించేలా**

ఇక తాజా చర్య ట్రంప్ అంతర్జాతీయ విద్యార్థుల్ని నియంత్రించే ప్రయత్నాల్లో భాగమేనని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా గతేడాది అమెరికాలోని పలు కాలేజీ క్యాంపస్‌లలో పాలస్తీనాకు అనుకూలంగా పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నాటి నుంచి అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన ఆంక్షలకు దిగింది. కానీ అమెరికా ప్రభుత్వం మాత్రం వీసా ప్రక్రియ సమయంలో సోషల్ మీడియా సమాచారాన్ని విశ్లేషించడం జాతీయ భద్రతా చర్యలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతోంది.

**భారత్‌లో అమెరికా రాయబార కార్యాలయం ప్రకటన**

అందుకు అనుగుణంగా గత సోమవారం భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఓ కీలక ప్రకటన చేసింది. అందులో 2019 నుండి, యునైటెడ్ స్టేట్స్ వీసా దరఖాస్తుదారులు వలసదారుల, వలసేతర వీసా దరఖాస్తు ఫారమ్‌లపై సోషల్ మీడియా ఐడెంటిఫైయర్‌లను అందించాలని కోరింది. అమెరికా జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారితో సహా, యునైటెడ్ స్టేట్స్‌కు అనుమతించబడని వీసా దరఖాస్తుదారులను గుర్తించడానికి మేము మా వీసా స్క్రీనింగ్, వెట్టింగ్‌లో అందుబాటులో సమాచారాన్ని ఉపయోగిస్తాము' అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అడుగు పెట్టిన శుభాంశు శుక్లా

పాట్నా : గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ను చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమయ్యారు. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ , వ్యోమగామి, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకు ప్రయాణించి భారత అంతరిక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఈ మిషన్ ద్వారా, 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడిగా, ఐఎస్ఎస్‌ను సందర్శించిన మొదటి భారతీయ వ్యోమగామిగా గుర్తింపు పొందారు. యాక్సియం-4 (ఏఎక్స్-4) వాణిజ్య అంతరిక్ష మిషన్, అమెరికా యాక్సియం స్పేస్ సంస్థ నిర్వహణలో, ఇస్రో, నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇసా) సహకారంతో జరిగింది. జూన్ 25, 2025, భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు, ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ప్రయోగం జరిగింది. శుభాంశు శుక్లా ఈ మిషన్‌కు పైలట్‌గా వ్యవహరించారు. పెగ్గీ విట్సన్ (అమెరికా, నాసా మాజీ వ్యోమగామి) ,స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్స్కీ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ) ఇతర సభ్యులు. గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్ బ్యాకప్ కెప్టెన్ గా ఉన్నారు. వ్యోమనౌక జూన్ 26, 2025 సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమైంది. 14 రోజుల పాటు ఈ నలుగురు ఐఎస్ఎస్‌లో శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తారు. సాంకేతిక సమస్యలు ఫాల్కన్-9లో ద్రవ ఆక్సిజన్ లీక్, రష్యన్ జ్వెజ్డా మాడ్యూల్‌లో పీడన సమస్య, వాతావరణ కారణాల వల్ల ఈ మిషన్ ఏడు సార్లు వాయిదా పడింది. మొదట మే 29, 2025న జరగాల్సిన ప్రయోగం జూన్ 25, 2025న విజయవంతంగా జరిగింది. శుభాంశు శుక్లా ఏడు పరిశోధన ప్రయోగాలను నిర్వహిస్తారు. దీర్ఘకాల అంతరిక్ష యాత్రలకు సంబంధించిన పోషకాహారం , జీవనాధార వ్యవస్థలపై అధ్యయనాలు. భారరహిత స్థితి (మైక్రోగ్రావిటీ) వల్ల ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని పరిశోధించే ప్రయోగాలు ఇదులో ఉటాయి. మైక్రోగ్రావిటీలో మొక్కల పెరుగుదలపై అధ్యయనం కూడా ఇందులో ఉంది. మొత్తం 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను సిబ్బంది నిర్వహించారు. శుభాంశు శుక్లా వాయేజర్ టార్డిగ్రేడ్స్ (సూక్ష్మజీవులు, కఠినమైన పరిస్థితుల్లో జీవించగలవి)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లి, వాటిపై పరిశోధనలు చేస్తున్నారు. శుభాంశు శుక్లా లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో పాఠశాల విద్య, 2005లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా 2006లో చేరారు, సుమారు 2,000 గంటల ఫ్లైట్ అనుభవంతో టెస్ట్ పైలట్‌గా పనిచేశారు 2019లో ఇస్రో యొక్క ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ (ఎంఏ) ద్వారా వ్యోమగామిగా ఎంపిక, 2020లో రష్యాలోని యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రాథమిక శిక్షణ, హ్యూస్టన్‌లోని నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌లో అధునాతన శిక్షణ పొందారు. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష పరిశోధనలో కీలకమైన మైలురాయి, ఇస్రో-నాసా సహకారాన్ని బలోపేతం చేసింది




## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు



జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోందంటూ ఇవాళ ఉదయం నుంచి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ వసూలు వార్తలను ఖండించింది. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేసింది. టోల్ వసూలు ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఛార్జీలను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవు. అవన్నీ ఫేక్ వార్తలు' అంటూ ఎన్‌హెచ్ఏఐ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై కేంద్రం తాజాగా క్లారిటీ ఇచ్చింది.

# ఇరాన్‌దే గెలుపు..
# అమెరికాను చెంపదెబ్బ కొట్టాం




**దుబాయి:** ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. 12 రోజుల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌పై తమ దేశమే విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. అలాగే, అమెరికా స్థావరాలపై దాడి చేయడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చామని వ్యాఖ్యానించారు. జూన్ 19 తర్వాత తొలిసారిగా ఇరానియన్ స్టేట్ టెలివిజన్‌లో ఖమేనీ వ్యాఖ్యల వీడియో ప్రసారమైంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇజ్రాయెల్ నాశనమవుతుందని అగ్రరాజ్యం భావించడం వల్లే ఈ యుద్ధంలో జోక్యం చేసుకుందన్నారు. అయితే, ఈ యుద్ధం వల్ల అమెరికా ఎటువంటి ప్రయోజనం సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ విజయం సాధించింది. అమెరికాను చెంపదెబ్బ కొట్టింది. సోమవారం ఖతార్‌లో అమెరికా కీలక స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను యాక్సెస్ చేయగలదు. అవసరమనుకుంటే దాడులూ చేయగలదు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు పునరావృతం కావొచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే.. శత్రువు కచ్చితంగా భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి రోజులు గడుస్తున్నా అలీ ఖమేనీ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఎక్కడ ఉన్నారంటూ వస్తోన్న వార్తల నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు.

## హనీమూన్ తరహా మర్డర్‌ను ఆపేసిన పోలీసులు

**పాట్నా :** మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్లాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్ముకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అలకనంద నదిలో పడిన బస్సు..
## ఇద్దరు మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బ్రదీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడినవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌థామ్ యాత్రకు వచ్చారు.

## ఈసీ కీలక నిర్ణయం..
## 345 రాజకీయ పార్టీలపై కొరడా




**ఢిల్లీ:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# ఇంటింటికి తొలి అడుగు

-మొదటిపేజీ తరువాయి

వేల రూపాయలను ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళల ఉచిత బస్సు అమలు చేస్తామని చెప్పడం వంటివి చేయాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు, ప్రజప్రతినిధులకు చెప్పారు. జులై ఒకటో తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి క్షేత్రస్థాయిలో నివేదికలను చంద్రబాబు తెప్పించుకుని ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తారట. ఉచిత ఇసుక, మద్యం వంటి విషయాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొనడంతో వారిని కూడా జనం వద్దకు పంపాలన్నది చంద్రబాబు ప్రయత్నం. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వారికి వివరించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా నియోజకవర్గం పరంగా ఏమి మంచి జరిగిందో జనాలకు వివరించి వారిలో ఏదైనా అసంతృప్తి ఉంటే దానిని తొలగించే ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఆలోచన. అయితే జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఎమ్మెల్యేలకు అంతుచిక్కడం లేదు.. చంద్రబాబు చేయించిన సర్వేల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల్లో ఎక్కువగా అసంతృప్తి ఉందని తేలింది. అందులో కొత్తగా ఎన్నికైన దాదాపు ఎనభై మంది ఎమ్మెల్యేల్లో అధిక శాతం కూడా ఉండటంతో వారిని ప్రజలతో మమేకం చేయాలని చంద్రబాబు ఈ కార్యక్రమాన్నితలపెట్టినట్లు కనపడుతుంది. దీంతో పాటు క్యాడర్ ను కూడా కలుపుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనగలిగితే ఎమ్మెల్యేలకు, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు హడావిడి కాకుండా నాలుగేళ్ల ముందు నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు కార్యకర్తలను కూడా మోటివేట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా కనిపిస్తుంది. మరి ఈ కార్యక్రమం ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావితి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా


గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం



భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నా యని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్లీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమేకాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్ధమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా ఆడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు



పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడమే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# కనిపించని కోనసీమ లీడర్లు...

**కాకినాడ :** అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.ఇక పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం వైసీపీ పరిస్థితి చెప్పనవసరమే లేదు. అసలు ఆ లీడర్లు ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. నేతలు ఎవరికి వారు బిజీ అయిపోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందట. కార్యకర్తలకు భరోసా ఇచ్చే నేత లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారట. ఇప్పటికైనా అంబేద్కర్ కోనసీమ జిల్లాపై పార్టీ అధినేత జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టాలని కోరుతున్నారట క్యాడర్. జిల్లాలో రాబోయే రోజుల్లో వైసీపీ యాక్టివిటీ స్పీడప్ అవుతుందో

## బాబూ.. 9,000 కోట్ల అప్పు కోసం..
## 1,91,000 కోట్ల గనుల తాకట్టు

-మొదటిపేజీ తరువాయి

వేదికగా.. 'చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు. చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది. ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు. రూ. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు. గతంలోనే ఈ రాజ్యాంగ ఉల్లంఘనపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ అప్పులు చేశారు. రానున్న రోజుల్లో మళ్ళీ మళ్ళీ ఏపీఎండీసీ ద్వారా అప్పులు చేయటానికి సిద్ధమయ్యారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రైవేటు వ్యక్తులు నేరుగా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు పార్టీలే నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. రూ.9000 కోట్ల అప్పుల కోసం ఏపీఎండీసీకి చెందిన రూ. 1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టటం దారుణం. అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావటం ద్వారా %ఖ్రావీణజ%పై సంవత్సరానికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోంది. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి?. మా హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పుల్లో సగం చంద్రబాబు ఈ ఒక్క? ఏడాదిలోనే చేశారు' అని చెప్పుకొచ్చారు.

## రాజకీయం ముసుగులో
## రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

అర్హత లేదని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా దేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు సీఎం చంద్రబాబు. మద్యం ఆదాయంలో రెండు శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయిపై పోరాడితే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సినీ సెలబ్రిటీలు ముందుకురావాలని కోరారు. గంజాయి వేరే ప్రాంతాలనుంచి తీసుకువచ్చి ఏపీలో అమ్మినా వదిలేది లేదని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

## ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో.. ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్రప్రభుత్వ సాయంతో ఏపీ ఫైబర్ నెట్‌ని పూర్తిగా పునరుద్దరిస్తామని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్‌లను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. 978 కిలోమీటర్ల జాతీయ జలమార్గాలు, 57 నదులతో భారతదేశంలో అత్యంత జలసంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉండటం మనకు గర్వకారణమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న లోతట్టు జలమార్గాల ద్వారా సంవత్సరానికి 8 మిలియన్ టన్నుల సరుకును తరలిస్తున్నామని వెల్లడించారు.

## మోదీ విజన్, చంద్రబాబు
## ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్దంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు.

## జాగ్రత్త నోటీసు

**KT&G కార్పొరేషన్ ఉత్పత్తుల యొక్క నకిలీల పట్ల జాగ్రత్త**

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా కొరియన్ కంపెనీ అయిన KT & G కార్పొరేషన్, చిరునామా 71, బియోట్కోట్-గిల్ డేడియోక్-గు, డేజియోన్ కలిగి ఇంటర్ ఏలియా,

KT&G KT&G, ESSE, మరియు .

అనే మార్కుల క్రింద ఉత్పత్తులను తయారు చేసి పంపిణీ చేస్తుంది.

పైన పేర్కొన్న మార్కులు KT&G కార్పొరేషన్ పేరుతో నమోదు చేయబడ్డాయి. ESSE తయారీదారు అయిన KT&G, 2024 నాటికి 148 దేశాలలో 870 బ్రాండ్లను విక్రయించే గ్లోబల్ కంపెనీ.

ఇటీవల, KT&G ఇండియా/ KT&G పంజాబ్/ KT&G అంబాలా వంటి మూడవ పక్షాలు KT&G కార్పొరేషన్ యొక్క పైన పేర్కొన్న మార్కుల కింద నకిలీ ఉత్పత్తులను తయారు చేస్తున్నాయని KT&G కార్పొరేషన్ దృష్టికి వచ్చింది. అటువంటి నకిలీ కార్యకలాపాలను అరికట్టడానికి, KT&G కార్పొరేషన్ భారతదేశం అంతటా స్థానిక తయారీదారులు మరియు పంపిణీదారులపై చట్టపరమైన చర్యను ప్రారంభించింది. ఈ విషయంలో, KT&G కార్పొరేషన్‌కు KT&G ఇండియా/ KT&G పంజాబ్/ KT&G అంబాలాతో ఏ విధంగానూ సంబంధం లేదని స్పష్టం చేయబడింది.

నకిలీ సిగరెట్ తయారీ మరియు పంపిణీ పెరుగుతోంది, ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థను అలాగే స్థానిక సమాజాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్యను మార్కెట్‌లో పరిష్కరించాల్సిన అత్యవసర విషయంగా మారడంతో, KT&G అలాగే ఇతర ప్రపంచ పొగాకు కంపెనీలు ప్రధాన నగరాల చుట్టూ కేంద్రీకృతమై తమ నకిలీ ఉత్పత్తి ప్రతిస్పందనలను బలోపేతం చేస్తున్నాయి.

చట్టపరమైన చర్యలతో పాటు, KT&G 2025 జూన్ నెలలో భారతదేశంలో తన బ్రాండ్‌లను అధికారికంగా ప్రారంభించాలని యోచిస్తోంది. అమ్మకాల పాయింట్లు, అధికారిక దిగుమతులు మరియు అధికారిక ఉత్పత్తులకు సంబంధించిన ఇతర సమస్యల గురించి విచారణలను భారతదేశంలోని KT&G యొక్క అధికారిక పంపిణీదారు కేదారాకు పంపవచ్చు. (ఇ-మెయిల్: goutam.mootha@kedaratrading.com)

KT&G కార్పొరేషన్ యొక్క నకిలీ ఉత్పత్తులకు సంబంధించి, KT&G కార్పొరేషన్ యొక్క ట్రేడ్‌మార్క్‌ల క్రింద తగిన అనుమతులు లేకుండా ఉత్పత్తులను ఉపయోగించిన/తయారీ చేస్తున్న/అమ్ముతున్న ఏదైనా సంస్థ/వ్యక్తి గురించి ఎవరైనా తెలుసుకుంటే, అటువంటి నకిలీ కార్యకలాపాలను క్రింద పేర్కొన్న ఇ-మెయిల్ చిరునామాకు, నకిలీ ఉత్పత్తి చిత్రం, వినియోగదారు/తయారీదారు/విక్రేత పేరు మరియు చిరునామాతో సహా నివేదించమని అభ్యర్థించబడింది:

KT&G కార్పొరేషన్
అఖిలేష్ కుమార్ రాయ్ ద్వారా
AZB & పార్ట్‌నర్స్, అడ్వకేట్స్ & సొలిసిటర్లు
ప్లాట్ నం. A-8, సెక్టార్-4, నోయిడా 201301, ఉత్తర్‌ప్రదేశ్
e-mail: akhileshkumar.rai@azbpartners.com

# వెల్దుర్తి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం







**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 26-06-2025,** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ మాదిగ గారు సభాధ్యక్ష్యత వహించారు వెల్దుర్తి మండలం ఎమ్మార్పీఎస్ ఆఫీసులో సమావేశం నిర్వహించి జులై 7.న రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యఅతిథి: పులి కుంట్ల గోపి మాదిగ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ దుమ్ము చిన్న మాదిగ గారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నూలు జిల్లా ఇంచార్జ్ వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జులై 7వ తేదీన ఈ గ్రామంలో జెండా ను ఆవిష్కరణ చేయాలని అదేవిధంగా ఆరోజు ఇన్ని రోజులు మన పోరాటానికి అండగా ఉండి నిలిచిన ప్రతి ఒక్క కులానికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలని అదేవిధంగా ఆరోజు గ్రామ సర్పంచ్ ఆహ్వానించి వారికి సన్మానం చేయాలని వారన్నారు గత 30 సంవత్సరాల నుండి కేవలం వర్గీకరణ కొరకే కాకుండా అనేకమైన పథకాల కొరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్నో ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ పెంపు మరియు వృద్ధాప్య, వితంతు, పెన్షన్ పెంపు కొరకు ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందని వారు గుర్తు చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గౌరవ మంద కృష్ణ మాదిగ గారు సమాజానికి చేసిన సేవలకు గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం జరిగింది రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు రావడం మన జాతికే గర్వకారణం అని వారన్నారు ప్రతి గ్రామంలో విద్యార్థులను మంచి చదువులు చదివించి మనం సాధించిన వర్గీకరణ ఫలాలను అందరం అనుభవించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య మాదిగ సీనియర్ నాయకులు మాసపోగు బజార్ మాదిగ, బజార్ మాదిగ,మోషే, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, సూర్యచంద్ర, వెంకటేష్, మధు శేఖర్, కృష్ణ, హుస్సేన్ సుధాకర్ సంతోష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించిన పోలీసులు





**బద్వేల్ జూన్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్, అర్బన్ సీఐ రాజగోపాల్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి, బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, డాక్టర్ సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆర్టిసి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని ,అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. మాదక ద్రవ్యాలను వినియోగించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణలో ప్రతీ ఒక్కరూ తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ, జయరాం రెడ్డి, రూరల్ ఎస్సై శ్రీకాంత్, అట్లూరు ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీ పశుదానా పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల, జూన్ 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ వెనుక ఉన్న పశువుల ఆసుపత్రి వద్ద రైతులకు రాయితీపై పశుదానా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని పశువులకు సంబంధించి రైతులకు అవసరమైన పశుదానాను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశుపాలన రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వం పశువుల పోషణకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి రైతు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**కరీంనగర్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు, పోలీసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. ముఖ్యంగా యువత మరియు విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి మరియు పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు మరియు ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం మరియు కార్యక్రమాలను చేపట్టామన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు.కమిషనర్ తమ ప్రసంగంలో విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా మరియు శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మరియు అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్విన్, ఏసీపీలు వెంకటస్వామి టౌన్, విజయ్ కుమార్ సీసీఆర్బి, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## పిఠాపురంలో పాఠ్య పుస్తకాల పంపిణీ

**విద్యతోనే భవిష్యత్ వికసనమే: లాజర్ బాబు**



**కాకినాడ జూన్ 26 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** స్థానిక రధాలుపేటలోని డీసీఎం పురపాలక ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాలా కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, పురపాలక వైస్ చైర్‌పర్సన్ జ్యోతి అప్పలరాజు, 16వ వార్డ్ కౌన్సిలర్ పెదపాటి రాజేష్ కుమార్, బల్ల వంశీ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఆధారపడిందని, అదే విద్యతో ఈ బీసీ ఎమ్మ స్కూల్ నుంచి ఎన్నో మంది ప్రభుత్వ ఉద్యోగాలు, డాక్టర్లు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులుగా ఎదిగారని తెలిపారు. ఈ ఘనత ఉపాధ్యాయుల కృషికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమానికి శ్రీ సింగం ప్రసాద్ మాస్టారు అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా హాజరయ్యారు.

## పీజీ సెట్ లో విద్యార్థిని ప్రతిభ



**హిస్టరీ విభాగంలో 7 వ ర్యాంకు సాధించిన చింతాడ లక్ష్మీ గాయత్రీ**

**శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చింతాడ మాధురి ,సత్యప్రసాద్**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల విడుదలైన పీజీ సెట్ ఫలితాల్లో పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామానికి చెందిన చింతాడ లక్ష్మీ గాయత్రి తన ప్రతిభ కనబరిచింది. హిస్టరీ విభాగంలో 100 మార్కులకు గానూ 94 మార్కులు సాధించి 7 వ ర్యాంకు సాధించి విజయం సాధించింది. ఈమె తండ్రి చింతాడ ప్రేమ కుమార్ ఆమదాలవలస లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సత్యవతి గృహిణి. లక్ష్మీ గాయత్రి ఘన విజయం పట్ల గోకర్ణ పల్లి గ్రామ సర్పంచ్ చింతాడ మాధురి , సత్యప్రసాద్ తో పాటు పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ప్రతిజ్ఞ చేయించిన మంత్రి రామానాయుడు.

**జండా ఊపి ర్యాలీని ప్రారంభించిన మంత్రి నిమ్మల.**

**కార్యక్రమంలో పాల్గొన్న సీఐలు కె రజిని కుమార్, మద్దాల శ్రీనివాస్.**




**పాలకొల్లు జూన్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీకి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు, మాదకద్రవ్యాల జోలికి యువత వెళ్లకుండా ప్రతిజ్ఞ చదువుతూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.కూటమి నాయకులు పి బాబు, జీవి,యూ కబర్ది, రజని, సూర్యనారాయణ రాజు, పెద్దిరాజు, బోనం నర్సయ్య, రామ లింగేశ్వరరావు,పద్మారావు తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ బి విజయ సారధి, సిఐలు కే రజని కుమార్, మద్దాల శ్రీనివాస్, జి శ్రీనివాస్,ఎస్ఐలు సిబ్బంది పాలకొల్లు లజపతిరాయ్ పేట మాంటిస్సోరి స్కూల్, మరియు కళాశాల విద్యార్థులు, అధినేత కే వి కృష్ణ వర్మ, శ్రీ విశ్వ విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టూవీలర్లకు టోల్ ఫీజు.. క్లారిటీ ఇచ్చిన గడ్కరీ

జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించిదంటూ వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.జులై 15 నుంచే అమల్లోకి తీసుకురానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టంచేశారు.టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమేదీ లేదని పేర్కొన్నారు.కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధించడం గురించి తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని తప్పుబట్టారు.టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి

**సమిష్టి కృషితోనే డ్రగ్స్ వినియోగాన్ని రూపుమాపగలం..**
**విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..**
**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**




**జూన్ 26,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డ్రగ్స్ వినియోగం వలన భవిష్యత్తు నాశనమవడంతో పాటు కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతొందని తుడా చైర్మన్,టిటిడి ఎక్స్ ఆఫిషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పరిష్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల పై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా ఆర్డిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్,జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఇతర నాయకులు అధికారులతో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నుంచి ఎంఆర్ పల్లి కూడలి వరకు వందలాదిమంది విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ను అరికట్టాలంటే సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు పై ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని చూడగలమన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాడదాం పోరాడదాం డ్రగ్స్ కు లివ్యతిరేకంగా పోరాడుదాం







**వేల మంది విద్యార్థుల తో.... ఫ్లెక్సీలతో.... భారీ ర్యాలీ నిర్వహించిన బూర్జ మండల సబ్ ఇన్స్పెక్టర్...... ఎం .ప్రవళిక**

**బూర్జ( ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ విభాగాల అధికారులు విద్యార్థులతో కలిసి గురువారం కొల్లివలస జంక్షన్ నుండి చీడివలస గురుకులం స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రవళిక మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల దుష్పరిమాణాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని విభాగాల అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించామని అన్నారు. యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, ఉజ్వలమైన భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు , జడ్పిటిసి బెజ్జవరపు రామారావు ,ఇతర విభాగాల అధికారులు, ప్రభుత్వ బాలుర, ప్రభుత్వ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు వద్దు...ఆరోగ్యమే ముద్దు


**డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యం**
**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**ఎస్. ఐ సత్యన్నారాయణ**






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే తమ లక్ష్యమని ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ జంక్షన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ మానవహారం చేపట్టారు.డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని ,అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.మాదక ద్రవ్యాలను వినియోగించిన ,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణలో ప్రతీ ఒక్కరూ తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్. ఐ రామచంద్ర రావు ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల,,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం,మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్ర ప్రసాద్ ,పట్నాన రాజారావు ,టీడిపి మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు , కాలేపు శ్రీనివాస రావు ,పైడి అరుణ, విద్యార్థులు ,ప్రజా ప్రతినిధులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిందాల్ కు భూములు ఇచ్చిన రైతులకు వెంటనే భూములు అప్పగించాలి..





**ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** జిందాలకు భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం, పోలీసులు కనీసం రోడ్డు పైకి రానివ్వకుండా, హోటల్లో భోజనాలు కూడా ఇవ్వనవకుండా నిర్బంధించడం అన్యాయమని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉన్న పాకిస్తాన్ తరహాలో నిర్వాసితులను నిర్బంధించడం విచారకరమన్నారు ఆరోజు జిందాల్తో చేసుకున్న ఒప్పందానికి దిక్కవరని ఆవేదన వ్యక్తం చేశారు ఎం ఎస్ ఎం ఇ ఈ ల పేరుతో ఎవరికో భూములు అప్పగిస్తే జెందాల కోసం త్యాగం చేసిన నిర్వాసితుల పరిస్థితి ఏమిటి అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడుతున్న నాయకులు పార్టీలు రెండు లక్షలకు ఒక గేదెను కూడా కొనలేని రేట్ ఇచ్చి భూములు లాగేసుకుంటే ఆ రైతులు పడుతున్న ఆవేదన వదిలేసి ఆందోళన నిర్వహిస్తున్న నిర్వాహస్తులను ఉద్దేశించి కొందరు చేస్తున్న ప్రకటనలు అడ్డుకుంటే ఉపేక్షించి లేదని హెచ్చరించడం ఎంత వరకు చదువు అన్నారు కంపెనీలకు మద్దతుగా మాట్లాడుతున్న వారు నిర్వశితుల బాగోగుల మాట ఏమంటున్నారు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం జిందాల కోసం త్యాగం చేసిన రైతులకు వెంటనే భూమి అప్పగించి , చిన్న పరిశ్రమల కోసం భూమికి కావాల్సి వస్తే ఆ రైతుల నుంచే మరల భూమి సేకరించాలన్నారు అంతేగాని పోలీసులను అడ్డం పెట్టుకొని బెదిరించడం సరికాదన్నారు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు వేసిన టెంట్ అని పీకేసి రోడ్డు మీదకు రాకుండా చేయడం ఏ దేశ రాజ్యాంగం అని పోలీసులు హెచ్చరించారు

## ఘనంగా రమేష్ జన్మదిన వేడుకలు.

**తిరుచానూరు ఐటీడీపీ అధ్యక్షులు**
**దామినేడు పదో వార్డ్ మెంబర్**
**రమేష్ పుట్టినరోజు**
**వేడుకలు ఘనంగా జరిగాయి.**



రమేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన అభిమానికి పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సుమారుగా 100 కిలోల భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం రమేష్ ను భారీ గజమాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ అభిమానులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరుని ఆశీర్వాదంతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే కాలం మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఆర్జే యూత్ అభిమానులను అభినందించారు. అంతకుముందు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర వన్నీయకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్ ను రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో జేబీ బాలు రాయల్, లడ్డు వినోద్, శ్రీకాంత్, జగ్గ,ప్రసాద్, తేజ, భూపతి, జాలీ రాయల్ తదితర రమేష్ మిత్ర బృందం పాల్గొన్నారు.

## గేదెల అప్పారావు ప్రియదర్శిని దంపతులచే శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 26** పోలవరం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయం వద్ద గేదెల. అప్పారావు, ప్రియదర్శిని, దంపతులచే శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన చేయుచున్నారు. వారిని వారి కుటుంబ సభ్యులకు శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్షలు ఆశీస్సులు కలగజేయాలని ఆలయ కమిటీ శ్రీదత్తసాయి సేవాసంఘం కోరుకుంటున్నాము.

## విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన..





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట మండలం వీరనారాయణ హై స్కూల్ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ వలన వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు నేటి విద్యార్థులు యువత మత్తుకు బానిసలు కాకుండా ఉత్తమమైన విద్యార్థులుగా ఉండటమే కాకుండా ఉన్నతమైన సమాజం కోసం పాటుపడాలన్నారు విద్యార్థులు యువత సక్రమ మార్గంలో పయనిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు, పాఠశాలలు వదిలివెళ్లేసరికి విద్యార్థులందరూ ఉత్తమ విద్యార్థులుగా తయారు కావాలన్నారు డ్రగ్స్ ఇతర మత్తు పానీయాల వల్ల ఎన్నో కుటుంబాలు సర్వ నాశనం అయ్యా అన్నారు విద్యార్థి దశలు నుండే ఈ అవగాహనతో మెలిగితే కుటుంబాన్ని ఉన్నతంగా నిలబెట్టుకోవచ్చు అన్నారు విద్యార్థులందరూ ఉత్తమ సమాజం కోసం పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మమ్ములూరి పద్మ, శ్యామల, నీలిమ, బంగారములతోపాటు ఐస్ స్కూల్లో ఉన్న ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు, సిబ్బంది, , మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు

## మత్తు వదలండి.. ఆనందంగా జీవించండి!







**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** శృంగవరపుకోట: రెవెన్యూ, పోలీస్ మరియు ప్రొహిబిషన్ శాఖల సంయుక్త ప్రయత్నంతో మత్తు పదార్థాల దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యానర్లు, ప్లకార్డతో సామూహిక ప్రచారం చేసిన శాఖాధికారులు, దేవి కూడలిలో నిలచి విద్యార్థులు, విద్యార్థినులు మరియు ప్రజలకు మత్తును వదిలించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్ సుధా రాజు ఎస్.కోట సర్పంచ్ సంతోష్ కుమారి ఎమ్మార్వో శ్రీనివాసరావు సిఐ నారాయణమూర్తి. ప్రొహిబిషన్ సిఐ రాజేష్ మరియు ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాన్ని విధ్వంసం చేస్తాయి. అందుకే వీటిని పూర్తిగా త్యజించి, సుఖమయమైన, ఆనందభరితమైన జీవితాన్ని గడపాలని ఈ కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రతీ ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరం కావాలి..

విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్.





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా "మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణ వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం" యువతను మాదక ద్రవ్యాలకు దూరం చేయడమే లక్ష్యంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన జిల్లా పోలీసుశాఖ. 'డ్రగ్స్ దుర్వినియోగం మరియు రవాణ వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం" సందర్భంగా విజయనగరం పట్టణంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో లీప్యారడైజ్ ఫంక్షను హాలు వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం, యువత, విద్యార్థులతో పట్టణంలోని లీ ప్యారడైజ్ నుండి కోట జంక్షను వరకు భారీ ర్యాలీ నిర్వహించి, యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ జూన్ 26న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ మాట్లాడుతూ - మాదక ద్రవ్యాలను నియంత్రించాలనే లక్ష్యంతో గంజాయి పంటను పండించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో ఏజన్సీ ప్రాంతాల్లో 15,000 ఎకరాల్లో గంజాయి పంటను సాగు చేస్తున్నట్లుగా డ్రోన్స్ సహాయంతో గుర్తించి, పంటను నాశనం చేసామన్నారు. పోలీసుశాఖ చేపడుతున్న నియంత్రణ చర్యలు ఫలితంగా నేడు 93 ఎకరాలకే గిరి శిఖర గ్రామాల్లో గంజాయి సాగును పరిమితం చేయగలిగామన్నారు. రాబోయే రోజుల్లో గంజాయి సాగును పూర్తిగా నియంత్రిసామన్నారు. గంజాయి వ్యాపారాలు సాగిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు చేపడుతున్నామని, వారు సంపాదించిన అక్రమ ఆస్తులను కూడా సీజ్ చేసి, ప్రభుత్వ పరం చేస్తున్నామన్నారు. విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి వ్యాపారాలతో అక్రమ ఆస్తులను కూడబెట్టిన 8మంది నిందితులకు చెందిన 9.20 కోట్ల ఆస్తులను ఇప్పటి వరకు సీజ్ చేసామన్నారు. మాదక ద్రవ్యాల అలవాటుకు యువత దూరంగా ఉండాలని, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. జిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్, ఐఎఎస్ మాట్లాడుతూ - యుక్త వయస్సులో ఉన్న వ్యక్తులు గంజాయికి అలవాటుపడే అవకాశం ఉన్నందున యువతను ఒకచోట సమావేశపర్చి, వారిలో చైతన్యం నింపేందుకు పోలీసుశాఖ ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా ఉండాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటుపడేందుకు ఆసక్తి చూపే వారిని నియంత్రించాలని, మాదక ద్రవ్యాల అనర్థాలపట్ల కలిగిన అవగాహనను ఇతరులకు తెలియజేసి, తద్వారా మరి కొంతమందిని చైతన్యపర్చాలని కోరారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - డ్రగ్స్ నియంత్రణ అన్నది సమాజానికి పెద్ద ఛాలెంజ్ మారిందన్నారు. జిల్లా పోలీసుశాఖ సంకల్పం కార్యక్రమాలతోను, ప్రచార రథంతోను విద్యార్థులను, ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావం ఏవిధంగా ఉంటుంది, కెరియర్, మానవ జీవితాలను ఏవిధంగా నాశనం అవుతాయన్న విషయాలపట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో విద్యార్థులు ఉంటారని, కాని డ్రగ్స్ వినియోగించడం ప్రారంభిస్తే త్వరితగతిన బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. డ్రగ్స్కు బానిసలుగా మారిన యువతకు వారి చెడు అలవాట్లు కు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి దురదృష్టవసాత్తు నేరస్థులుగా మారుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే 200కేసులు నమోదు చేసి, 360 మందిని అరెస్టు చేసి, పెద్దసంఖ్యలో గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.అదే విధంగా వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా పెట్టామన్నారు. గంజాయిని ఎవరైనా వినియోగించినా, విక్రయించినా, అక్రమ రవాణకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ - యువతను సన్మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీగారు సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టి, యువతను మత్తు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ కనబర్చాలని, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొంప కృష్ణ, వెంకట పద్మ ఆసుపత్రి వైద్యులు డా.వెంకటేశ్వరరావు, రాజాం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్వప్న హైందవి, మోటివేషనల్ స్పీకరు శ్రీనివాస్ సోను ప్రసంగించి, విద్యార్థులు, యువతకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించి, కుటుంబాలను నాశనంచేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల అప్పలరాజు అలియాస్ గాంధీ మాస్టర్ మరియు పల్సర్ బైకు రమణ యువతను మాదక ద్రవ్యాలవైపు ఆకర్షితులు కాకుండా ఆలపించిన గీతాలు యువతను ఎంతగానో చైతన్యపర్చాయి. అదే విధంగా విద్యార్థులు కోట జంక్షను వద్ద నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కూడా ప్రజలను, యువతను ఆకట్టుకున్నాయి. లీప్యారడైజ్లో ఏర్పాటు చేసిన సెల్ఫీ ఫ్లెక్సీలో యువత గంజాయి దూరంగా ఉంటామని తెలుపుతూ ఫోటోలు, సంతకాలు చేసేందుకు ఆసక్తి కనబర్చారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత యువతతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాచారాన్ని పోలీసుశాఖకు అందిస్తామని ప్రతిజ్ఞ చేసారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్స్ ను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, స్థానిక ఎమ్మెల్యే అధితి గజపతిరాజు, పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాస రావు, ఆర్. గోవిందరావు, వీరకుమార్, రవీంద్రా రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత దేశ భవిష్యత్తు అంటాం... ఆ భవిష్యత్తు బూడిద కాకూడదంటే మత్తుపదార్థాలను దూరం చేయాలి...







.డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ గొంప క్రిష్ణ

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ అనంతరం గొంప క్రిష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ: గత ఒక సంవత్సరం కాలంగా గంజాయి సాగును అరికట్టేందుకు అన్ని మార్గాల్లో కృషి చేస్తున్నామని, కానీ దీనిపై ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువతను బెట్టింగ్, గంజాయి, మత్తుపదార్థాల దారిలోకి లాగుతున్న అసాంఘిక శక్తులను కఠినంగా ఎదుర్కొనడంలో ప్రభుత్వానికి, పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. 'బెట్టింగ్ గంజాయి మహిళలపై వేధింపులు" లాంటి నేరాలపై సున్నితంగా కాకుండా, కఠినంగా వ్యవహరిస్తామని, ఎవరు మధ్యలో మాట్లాడినా ఉపేక్షించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు. టెక్నాలజీ ఆధారంగా నిఘా" యువతను గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ వైపు లాక్కెళ్లే అసాంఘిక శక్తులపై టెక్నాలజీ ద్వారా ప్రత్యేక నిఘా అమలు చేస్తున్నాం. వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛ ప్రభుత్వం ఇచ్చింది. కఠిన హెచ్చరిక" మళ్ళీ మళ్ళీ చెబుతున్నాం... డ్రగ్స్, బెట్టింగ్, మహిళలపై వేధింపులు వంటి కేసుల్లో పాలుపంచుకున్నా మీ వెనక ఎవరున్నా, ఎలాంటి రాజకీయ ఒత్తిడులు వచ్చినా కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఎటువంటి పైరవీలు, సిఫారసులు చెల్లవు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో: విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్. విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి.విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు డీసీఎంఎస్ చైర్మన్ మరియు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ.

# బివిఎస్ ఆధ్వర్యంలో బోయ వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధనకై నిరసన గళం

బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న ఆధ్వర్యంలో మంత్రాలయం తరలి వెళ్లిన బోయ వాల్మీకులుబోయ వాల్మీకులకు ఎస్టీ హెూదా కల్పించాలి బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న బోయ వాల్మీకులకు ఎస్టీ హెూదా కల్పించాలని వాల్మీకి బివీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న డిమాండ్ చేశారు. గురువారం బివిఎస్ నాయకుల ఆధ్వర్యంలో బోయ వాల్మీకులు తమను ఎస్టీలుగా పునరుద్ధరించాలని కోరుతూ ర్యాలీతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలల వేసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ కె. రమాదేవి కి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూల్ ఎస్టీ బిసి గ్రౌండ్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బోయ వాల్మీకులకు ఎస్టీ హెూదా కల్పిస్తానని హామి ఇచ్చారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. భారత రాజ్యాంగ చట్టం 1951 జి.ఓ.ఎం. ఎస్ 1527/1951 ప్రకారం వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించింది. 1968 వరకు బోయలు ఎస్టీలోనే కొనసాగారు. ఉమ్మడి ఏపీలోని రాయలసీమ ప్రాంతంలో వాల్మీకి బోయల జనాభా ఎక్కువ. దీనివల్ల ఆధిపత్య కులాలవారు బోయ లు ఎస్టీలుగా ఉంటే తమ రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందిగా మారుతారని కుట్రలు పన్నారు. దీం తో అప్పటి నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం బోయలకున్న ఎస్టీ రిజర్వేషన్ను రద్దు చేసి బీసీ-ఏజాబితాలో చేర్చింది. దీంతో వారికి తీరని అన్యా యం జరిగింది. అప్పటి నుంచి దశాబ్దాలుగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమిస్తూనే ఉన్నారు. ప్రపంచీకరణ వల్ల బోయలు అడవులను వదిలి మైదాన ప్రాంతాలకు వచ్చి స్థిరపడ్డారు. కులవృత్తి లేని బోయలకు సమాజంలో సరైన గుర్తింపు లభించక ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారుఈ కార్యక్రమంలో బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు మహేంద్ర నాయుడు, పత్తికొండ కార్యదర్శి చెన్నకేశవులు , బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు వీవీ నాయుడు, మరియు బివిఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ సీజ్



**తాళ్లపూడి, జూన్ 26, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం గురువారం తాళ్లపూడిలో ఇసుక తరలిస్తున్న లారీని చెక్ చేయగా ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా నిర్వహిస్తున్న కారణంగా లారీని సీజ్ చేసి తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సబ్ డివిజనల్ టాస్క్ ఫోర్స్ ఏఎస్ఐ. ఇ. ఆర్. కే. గంగాధర్ రావు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అపరాధ రుసుము చెల్లించిన తర్వాత మైనింగ్ శాఖ లారీని విడుదల చేస్తారని తెలిపారు

## వైసిపి విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



**తాళ్లపూడి,జూన్26, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కాతేరు నాలుగో లైన్ బ్రిడ్జి దగ్గర ఉన్న వెంకటాద్రి గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉభయ గోదావరి జిల్లాలా రీజనల్ కో-ఆర్డినేటర్ బోత్స సత్యనారాయణ హాజరవుతారని కొవ్వూరు నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి



**తాళ్లపూడి, జూన్26, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడిమండలంఅన్నదేవరపేట గ్రామానికి చెందిన కొయ్య ముత్యాలు అనే వ్యక్తి ఠాగూర్ ఫ్యాక్టరీలో పని ముగించుకుని బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎస్.కె. సుధీర్ అను వ్యక్తి తాళ్లపూడి నుండి అన్నదేవరపేట వస్తూ ఇరువురు అన్నదేవరపేట సొసైటీ దగ్గరిక ఎదురెదురుగా ఢీకొని కొయ్య ముత్యాలు మృతి చెందడం జరిగిందని తాళ్ళపూడి ఎస్సై. టి. రామకృష్ణతెలిపారు.ప్రమాదంలో గాయాలు భారిన పడిన ఎస్.కె సుధీర్ ను 108 అంబులెన్స్ లో గోపాలపురం హాస్పిటల్ కు తరలించడం జరిగిందని దీనిపై పూర్తి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు

## గంట్యాడ లో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ..



**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, గంట్యాడ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సిబ్బంది, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ స్పృహ సమావేశం నిర్వహించారు. ప్రధాన వీధుల్లో "నషా ముక్త్ భారత్" నినాదాలతో ర్యాలీ డ్రగ్స్ ప్రభావాలు, యువజన సురక్షితత పై ఉపన్యాసాలు 14446 (హెల్ప్లైన్), 1933 సేవల గురించి అవగాహన 2025 ప్రపంచ థీమ్ కు అనుగుణంగా కార్యక్రమం డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి సముదాయం కట్టుబడి ఉంది.

## తలారి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు



**తాళ్లపూడి ,జూన్ 26, ప్రజాజ్యోతి న్యూస్** మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన వైసిపి తాళ్లపూడి జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి మరియు పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీకి కార్యక్రమాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్తూ ప్రస్తుత ప్రభుత్వంపై వైఫల్యాలపై బలమైన గళం వినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు పై అదే వైసిపి పార్టీకి చెందిన సాలి వేణు సోషల్ మీడియాలో కించపరుస్తూ పోస్టు పెట్టిన (వేణు) తన పదవికి రాజీనామా చేసి క్షమాపణలు తెలియజేయాలని తాళ్లపూడి వైసీపీ జేఏసీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. పోసిరాజు, జేఏసీ. చైర్మన్ యాళ్ళ బాబురావు, సాయిస్ఫూర్తి సీఈవో గూడ విజయరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, సర్పంచ్ గండి రాంబాబు, మాజీ ఎంపీటీసీ చిక్కాల మహేష్, మర్లపూడి అచ్చిబాబు, దాకేరాజు, నూతంగి సురేష్, కొయ్య దుర్గారావు, తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్ర ప్రతి పౌరుని బాధ్యత:

డి.ఎస్.పి శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాస్

**మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై గుంతకల్లులో భారీ ర్యాలీ**




**గుంతకల్లు జూన్ 26 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుత యువత మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకూడదని,దీని వల్ల వారి జీవితాలు నాశనంవుతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తోందని, వీటికి దూరంగా యువత ఉండాలని, మాదకద్రవ్యాల నియంత్ర ప్రతి పౌరుని బాధ్యత అని ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్యకు తెలియజేశారు.మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల ఆరోగ్యం, కుటుంబ జీవనం, మరియు సామాజిక హోదా దెబ్బతినే ప్రమాదం ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ యువతకు తెలియజేశారు.ఈ ర్యాలీ ద్వారా సమాజంలో మాదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించడం, వాటి అక్రమ రవాణాను నిరోధిం చడం కోసం పోల్నీ శాఖ చేపడుతున్న చర్యలను బిజెపి మహిళ రాష్ట్ర నాయకురాలు వనగుంది విజయలక్ష్మీ వివరించారు .యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, సానుకూల జీవనశైలిని అవలంబించాలని టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు కోరారు.ఈ ర్యాలీలో పోలీసు అధికారుల తో పాటు స్థానిక ప్రజలు, విద్యార్థిని ,విద్యార్థుల, మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అందుబాటులో లేని పెద్ద బిడ్డ పంచాయతీ సచివాలయ ఉద్యోగ సిబ్బంది.

ప్రజలుఇక్కట్లు



**అనంతగిరి. జూన్. 26.ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్. శంకర్.** ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా అవసరాలు. ప్రజా సమస్యలు తీర్చవలసిన ప్రభుత్వఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండకుండా విధులకు డుమ్మా కొట్టడంతో పంచాయతీ ప్రజలు పలు అవస్థలకుగురవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పెద్ద బిడ్డ గ్రామపంచాయతీ సచివాలయ ఉద్యోగులు ఏ ఒక్కరు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని మైదాన ప్రాంతాలైన విశాఖపట్నం ఎస్.కోట నుండి రాకపోకలు జరుపుతు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా కొందరు ఉద్యోగులు ప్రజలకు నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని చెరుకుమడత.మేడ పర్తి తదితర గ్రామాల ప్రజలు గురువారం నాడు ప్రజా జ్యోతి విలేఖరికి వివరాలు తెలిపారు. ప్రజలు మాట్లాడుతూ విద్యార్థిని.విద్యార్థులకు పాఠశాలల్లో చేర్పించాలంటే కులం.ఆదాయంవంటి ఇతర ధృవపత్రాలు ఎంతో అవసరమని పత్రాలు పొందాలంటే సచివాలయంలో వివిధ కేటగిరిలో ఉన్న ఉద్యోగులే ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ.సంబంధిత ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.అందువల్ల నేటికీ విద్యార్థి విద్యార్థిని. విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించలేక తల్లిదండ్రులు అల్లాడుతున్నారని. ముఖ్యంగా స్థానిక వీఆర్వో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని వీఆర్వో పనితీరు సక్రమంగా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు స్పష్టం చేశారు. ధ్రువపత్రాలు మంజూరు కొరకు సచివాలయ కార్యాలయంచుట్టూవారం రోజులుగా తిరుగుతున్న ఏ ఒక్కరు కార్యాలయంలో ఉండరని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకుని విద్యార్థిని విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాల?

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




ర్యాలీ నిర్వహిస్తున్న రెవిన్యూ విభాగపు అధికారి శ్రీ డా. . భరత్ నాయక్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు




**ప్రజా జ్యోతి పత్తికొండ** మారకద్రవ్యాలు లేని రాష్ట్రాన్ని నెలకొల్పుదామని, రెవెన్యూ విభాగపు అధికారి శ్రీ డా.. భరత్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పత్తికొండ లో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రతిభ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, అధికారులతో కలిసి ప్రజా ప్రతినిధులు సాంబశివారెడ్డి మరియు బత్తిని లోకనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధి సాంబశివారెడ్డి, మాట్లాడుతూయువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి, కొకైన్ వంటి పదార్థాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగపు అధికారి శ్రీ డా.. భరత్ నాయక్, పత్తికొండ , డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) , పత్తికొండ, ప్రజా ప్రతినిధులు సాంబశివా రెడ్డి మరియు బత్తిని లోక్నాథ్ మరియు ఇతరులు, ఇన్స్పెక్టర్లు, పత్తికొండ పట్టణము మరియు రూరల్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మండల పరిషత్ అదికారి, పత్తికొండ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, పత్తికొండ , ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్ , పత్తికొండ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా..

**యువతా మేలుకో భవితను మలచుకో డ్రగ్స్ ను పదులకో... ఐటీడీఏ పీవో కే. రాములు నాయక్,,**







**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 26** మత్తు పదార్థాల సేవనం వలన ఎటువంటి అనర్థాలు జరుగుతాయో పోలవరం మండలం పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఏటుగట్టు సెంటర్లో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. మండల తాసిల్దార్ ఎంపీడీవో, సీఐ, ఎస్సై, ఎక్సైజ్ ఎస్ఐలు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఐ టి డి పి ఓ కే. రాములు నాయక్, మాట్లాడుతూజి తెలిసి తెలియని వయసులో సరదాకు మొదలుపెట్టిన మత్తు పదార్థాల వాడకం, తరువాత భవిష్యత్తు అంధకారంగా మారేవరకు వదలవు అని హెచ్చరించారు. ఆరంభంలోనే వాటి జోలికి పోకుండా, ఎవరు ఎంత బలవంతం చేసినా లొంగక నిగ్రహంగా ఉండి చదువు పైన దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలు అయితే ఆరోగ్యం దెబ్బతినడమే కాక, సమాజంలో గౌరవం కూడా కోల్పోతామని చెప్పారు. పోలవరం సిఐ మాట్లాడుతూ పొగత్రాగడంతో మొదలయ్యే దురలవాటు గంజాయి కోకెన్ వంటి మత్తు పదార్థాల సేవనం వరకు తీసుకువెళుతుందని చెప్పారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు చదువులో వెనుకబడటంతో పాటు, జ్ఞాపకశక్తి మందగించి ఏ విషయం పైనా దృష్టి సారించలేరు. విద్యార్థి దశలోనే మంచి క్రమశిక్షణ పాటిస్తూ మత్తుపదార్థాల జోలికి పోకుండా, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కష్టపడి చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుని నలుగురికి ఆదర్శప్రాయంగా నిలవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వరరావు, ఎపిఎం జేమ్స్ ,మండల అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, మండల నాయకులు గ్రామ ప్రజలు విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ధర్మారావు పౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి 40 సిమెంట్ బస్తాలు అందజేత.



**పోడూరు, జూన్ 25,ప్రజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో పెద్దపాలెం శివారు దుర్గమ్మ తల్లి ఆలయా నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా ఆలయ కమిటీ జలవనురుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుని కోరగా ఆయన తన తండ్రి పేరు మీద స్థాపించినటువంటి ధర్మారావు ఫౌండేషన్ ద్వారా 40 సిమెంట్ బస్తాలను బుధవారం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీను, మేడిశెట్టి కేశవ నాయకులు, యెల్లమెల్లి వెంకటరావు,కేతా వెంకట హరికృష్ణ,తంగెళ్ల విష్ణు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి.

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్




**గుంతకల్లు జూన్ 26 (ప్రజా జ్యోతి):** బుధవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్నటువంటి ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నటు వంటి విద్యార్థులకు తక్కువ ధరలో బస్సు పాస్ ధరలు పెట్టాలని గుంతకల్లు ఆర్టీసీ డిఎం ని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంద.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి అఖిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివమణి,పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హన్,ముత్యార్, రాజకుమార్,రంజిత్, సేవా కుమార్, హరీరం,వరుణ్ తేజ తదితరులు పాల్గొన్నారు

## గేదెల అప్పారావు ప్రియదర్శిని దంపతులచే శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 26** పోలవరం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయం వద్ద గేదెల. అప్పారావు, ప్రియదర్శిని, దంపతులచే శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన చేయుచున్నారు. వారిని వారి కుటుంబ సభ్యులకు శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్షలు ఆశీస్సులు కలగజేయాలని ఆలయ కమిటీ శ్రీదత్తసాయి సేవాసంఘం కోరుకుంటున్నాము.

## మొహర్రం వేడుకలకు పోలీస్ అనుమతి తప్పనిసరి..

జొన్నగిరి ఎస్సై యన్.సి మల్లికార్జున



**ప్రజా జ్యోతి తుగ్గలి** జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జొన్నగిరి సబ్ ఇన్స్పెక్టర్ యన్.సి మల్లికార్జున అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామాల్లో మొహర్రం వేడుకలు ప్రశాంతంగా ఎటువంటి గొడవలు లేకుండా చేసుకోవాలని పండుగ నిర్వహించాలంటే పోలీసుల నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే ఏమైనా సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# కసాపురం రిజర్వాయర్ కు ఆంధ్రీనీవా తో నింపాలి:

సిపిఐ బృందం

**గుంతకల్లు జూన్ 26 (ప్రజా జ్యోతి):** కసాపురం రిజర్వాయర్ కు ఆంధ్రీనీవా తో నింపాలని బుధవారం సిపిఐ బృందం కసాపురం రిజర్వాయర్ను పరిశీలించారు. సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి,సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, పట్టణ రూరల్ సహాయ కార్యదర్శిలు రామాంజనేయులు యాదవ్, ఎస్ఎండి గౌస్ పాల్గొని మాట్లాడుతూ కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం, సంఘాల, దోసులోడికి ఇతర గ్రామాలకు త్రాగునీరు ఇబ్బంది ఉండడం వల్ల 2001లో ప్రభుత్వం 16 ఎకరాలు లో 9 ఎకరాలు విస్తీర్ణతో రిజర్వాయర్ను ఏర్పాటు చేయడం జరిగింది. తక్కిన 7 ఎకరాలువాటర్ ఫిల్టర్ ప్లాంట్, ఆఫీసు నిర్వహణకు వాడుకున్నారు. నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ,దూరంగా వెళుతున్న తుంగభద్ర కాలువ నుండి కసాపురం రిజర్వాయర్కు నీరు నింపేవారు.తుంగభద్ర నీరు ఆగిన తరువాత ఆనాటి నుండి రిజర్వాయర్ వైపు నాయకులు, అధికారులు గాను చూడలేదుకు అందుకు నిరసనగా మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టి డం జరిగింది. బుధవారం ఆంధ్రీనీవా కాలువ రిజర్వా యర్ కు ఆంధ్రీనీవా ద్వారానే నింపవచ్చు ,అదేవిధంగా నీరును నింపడం వలన చుట్టుపక్కల ఉన్నటువంటి బోర్లకు రీఛార్జ్ అయి, వ్యవసా యానికి కూడా ఉపయోగపడ తాయి. అదే విధంగా గుంతక ల్లు పట్టణానికి కూడా త్రాగు నీరు వాడుకోవడానికి క్రీస్తు కేసులు గాదిలింగప్ప గారు ఆధ్వర్యంలో (ఎక్స్ ఎమ్మెల్యే) మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం పొందినది.అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో ఇప్పటి జిల్లా కలెక్టర్ గారు స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు సిపిఐ పార్టీ మరియు దేవాలయ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం వారు కూడా అర్జీ ఇవ్వడం జరిగింది. దానిని వెంటనే గుంటకల్ ఆర్డీవో గారికి ఇచ్చి ఈ పనులు పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ నేటికీ ఆర్డీవో కుంభకర్ణ నిద్రలో ఉన్నారని, అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన వెంటనే పనులు ప్రారంభించి రిజర్వాయర్కు ఆంధ్రీనీవా నీరు నింపాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి వెంకట నాయక్ ఆటో యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు నందకిషోర్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి అఖిల్ ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు మనీ ఆటో యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి సూరి మరియు సిపిఐ నాయకులు గురు స్వామి వినోదు రోహిత్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు యశ్వంతు శివ సాయి పునీత్ పప్పీ శివ సిపిఐ నాయకులు గడ్డం భాష కత్తి శీన నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు చెక్ యువత భవిష్యత్తుకి రక్షణ

బాపట్లలో నషా ముక్త్ భారత్ ర్యాలీ ఐదువేల మందికిపైగా పాల్గొనడంతో ఉత్సాహం

**బాపట్ల జూన్ 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం సమాజానికి చేయాల్సిన పెద్ద సేవ అని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. మత్తు పదార్థాలను అమ్మే వారు చిన్నారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇది కేవలం నేరమే కాదు భవిష్యత్ తరం మీద దాడి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బాపట్లలో గంజాయి వ్యాప్తిని పూర్తిగా నియంత్రించగలిగామన్నారు. మళ్లీ ఎవరు అలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమన్నారు. "స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరాలంటే నషా ముక్త సమాజం అవసరం అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు చెక్ పెట్టాలి. ఉపాధ్యాయులు మంచి మార్గాన్ని చూపే గురువు పాత్ర పోషించాలి. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకం. యువతపై భవిష్యత్తుకు గౌరవం కలిగించే దిశగా ప్రభావం చూపాలి అని అన్నారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ, మత్తు పదార్థాల కారణంగా విద్యార్థుల జీవితం నాశనం అవుతోంది. వాటిపై సమాచారం ఇచ్చే వారిని గోప్యతతో రక్షిస్తాం. విద్యా సంస్థల వద్ద చైతన్య కార్యక్రమాలు పెంచుతున్నాం. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి" అని పిలుపునిచ్చారు.ఎస్పీ తుషార్ డూడీ మాట్లాడుతూ, ఇప్పటికే గంజాయి కేసులు 80 శాతం తగ్గాయి. ఈగల్ సెల్' ద్వారా మత్తు పదార్థాలపై కఠిన నిఘా పెట్టాం. ఐదు వేల మందికి పైగా విద్యార్థులు, యువత, ఉద్యోగులు పాల్గొనడం హర్షణీయం. మత్తు పదార్థాలు వాడటం లేదా విక్రయించడాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ర్యాలీ మున్సిపల్ స్కూల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం మానవహారం నిర్వహించి మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్ విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.



# చీకటి ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు దీనిని ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా పాటిద్దాం!

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమం, ప్రజలకు కరపత్రాలు పంపిణీ

**గుంతకల్లు ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి):**అనంతపురం నగరంలోపే గురువారం ఐఎఫ్టియు, మాదిగ హక్కుల పోరాట సమితి, పి డి ఎస్ యు, కే ఎన్ పి ఎస్,బహుజన యువజన వేదిక,సామాజిక న్యాయ వేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా అలహాబాద్ హైకోర్టు తన పార్లమెంట్ సభ్యత్వం రిగ్గింగ్ ద్వారా గెలిచిందని రద్దు పరచడంతో తన అధికారం కోల్పోతుందని అసాధారణ పద్ధతిలో జూన్ 26, 1975 సంవత్సరంనా ఎమర్జెన్సీని ప్రకటించి తన నియంతృత్వ పాసిస్ట్ ధోరణితో అక్రమంగా 170 మందిని పార్లమెంట్, రాజ్యసభ సభ్యులను,దాదా పుగా రెండు లక్షల మందిని ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమ కేసులు బనాయించి జైలలో బంధించడం,కమ్యూ నిస్టు విప్లవకారులను అనేక మందిని బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం,పత్రికా స్వేచ్ఛ,సభ స్వేచ్ఛ,భావ ప్రకటన స్వేచ్ఛను హరించి ప్రజల హక్కులను తీవ్రంగా అణిచివేయడం జరిగినది.దేశంలోని ప్రజా స్వామ్యాన్ని తన ఫాసిస్ట్ నియంతృత్వ ధోరణితో ఖూనీ చేయడం జరిగినది.ఈ చీకటి ఎమర్జెన్సీకి 2025 జూన్ 26 కు 50 సంవత్సరాలు అవుతున్నది.అందుకు ఆ చీకటి దినాన్ని వ్యతిరేకిస్తూ టవర్ క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అప్పటి ఇందిరాగాంధీ ప్రస్తుత మోడీ ప్రభుత్వ పాసిస్ట్ నియంతృత్వ పరిపాలన గురించి మాట్లాడడం జరిగినది.అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం పోలీసులు మిలటరీ ద్వారా ప్రజల హక్కులను స్వేచ్ఛను హరిస్తే ప్రస్తుత మోడీ ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఎన్ ఐ, ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థను, రక్షణ శాఖను దుర్వినియోగం చేస్తూ తమ పార్టీ అవసరాలకు ప్రతిపక్ష పార్టీలను అణిచివేయ డానికి ఉపయోగించడం జరుగుతున్నది.ప్రస్తుతం దేశం లో అప్రకటిత ఎమర్జెన్సీ ని కొనసాగిస్తూ దండకారణ్యం ప్రాంతంలో ఆదివాసులను మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో అణిచివేస్తూ వారిని ఊచ కోత కోయడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రజాస్వామ్యానికి మోడీ ప్రభుత్వం తీవ్ర విఘాతం కలిగించడం జరుగుతున్నది . దేశంలో మెజార్టీ వర్గాన్ని మతం పేరుతో తమకు అనుకూలంగా తిప్పుకొని వారితో మూక దాడులను హత్యలను చేయిస్తూ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలు తీవ్ర అభద్రతాభా వంతో జీవించడం జరుగు తున్నది.జమ్మూ కాశ్మీర్లో జరిగిన పహల్గం ఘటన, అయోధ్య రామ జన్మభూమి, గోద్రా సంఘటన,మణిపూర్ మారణ హోమం ఎన్ ఆర్ సి తదితర వాటిలో జరిగిన హింసాత్మక సంఘటనలలో వేల మంది ప్రజలు తమ ప్రాణాలను ఆస్తులను కోల్పోవడం జరిగినది.ప్రస్తుతం అప్పటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ మించి దేశంలో మోడీ షా తన ఫాసిస్ట్ నియంతృత్వ ధోరణితో అణిచివేస్తూ ఫెడరల్ స్ఫూర్తిని, లౌకికవాదాన్ని దెబ్బతీస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడం జరుగుతున్నది.ఈ అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా దేశంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిరసనలను చేపట్టడం జరుగుతున్నది. అయినా మోడీ షా తన పాసిస్ట్ నియంతృత్వ మతోన్మాద చర్యలు, అప్రకటితో ఎమర్జెన్సీని కొనసాగించడం జరుగుతు న్నది. వీటికి వ్యతిరేకంగా నిరంతరం ప్రజలు ఆందోళన కార్యక్రమాలు ప్రచారాలను చేయడం ద్వారానే వాటిని అడ్డుకోగలుగుతామని తెలపడం జరిగినది తర్వాత కరపత్రాలను టవర్ క్లాక్ సర్కిల్లో ప్రజలకు పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు) నగర అధ్యక్షులు దావీద్, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పసులూరు ఓబులేసు, పి డి ఎస్ యు నగర కార్యదర్శి శంకర్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు నల్లప్ప, ఓబులయ్య, బహుజన యువజన వేదిక జిల్లా కార్యదర్శి చంద్ర చర్ల హరి, సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప , ఐ ఎఫ్ టి యు నగర ఉపాధ్యక్షులు నాగరాజు, కమిటీ సభ్యులు కుమార్,నరసప్ప, నాగభూ షణం తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా నిలుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్

మాజీ ఎంపీపీ కూన ప్రమీల



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పేదల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు .పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నాడు పొందూరు మండలం రెడ్డి పేట గ్రామానికి చెందిన రెడ్డి అచ్చంనాయుడు ఆరోగ్య సమస్యల ఖర్చు నిమిత్తం రూ. 5,03,730 సి. ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు

నగరుడోన వీరేష్, స్టోర్ డీలర్ శ్రీనివాసులు



**గుంతకల్లు జూన్ 26( ప్రజా జ్యోతి):** 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆదేశాల మేరకు మరియు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సూచనల మేరకు గురువారం గుంతకల్లు పట్టణంలోని 33 వ వార్డు లో గల షాప్ నంబర్ 11 స్టోర్ డీలర్ మరియు 33 వ వార్డు టిడిపి నాయకులు నగర డోనా వీరేష్ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు, దీర్ఘకాలక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

## బి.ఎస్.పి అనంతపురం జిల్లా ఇన్చార్జిగా బైనేని శ్రీనివాసరాజు నియామకం



**గుంతకల్లు జూన్ 26 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా ఇన్చార్జిగా గుంతకల్లు పట్టణానికి చెందిన బైనేని శ్రీనివాసరాజును రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ నియమించినట్లు బైనేని శ్రీనివాసరాజు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.నా మీద నమ్మకంతో జిల్లా ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చిన బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండాకృషి చేస్తానని,జిల్లా లో అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి మరింత తోడ్పడు తానని,ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శు లు రాయలసీమ జోన్ ఇన్చార్జిలు గద్దల నాగభూషణం కి, చిందనూరు నాగరాజు కి, జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు కి మరియు జిల్లా కమిటీ వారికి, సీనియర్ నాయకులకు కార్యకర్తలకు శ్రీనివాసరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం:

కలెక్టర్ బాపట్లకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు



**బాపట్ల, జూన్ 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివని, వాటిని జిల్లాలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం కలెక్టరేట్లో జరిగిన రెడ్ క్రాస్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సభ్యత్వాల నమోదు విషయంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గవర్నర్ చేతుల మీదుగా బెస్ట్ రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కృష్ణా వరద సమయంలో రెడ్ క్రాస్ సేవలు భేష్‌గా సాగాయని గుర్తుచేశారు. విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ఈ సంస్థ సేవలు అభినందనీయం అని ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు సభ్యత్వ నమోదు చేసిన అధికారులకు అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, వైద్య అధికారి విజయమ్మ, సాంఘిక సంక్షేమ అధికారి రాజ్ దిబోరా, పంచాయతీ అధికారి ప్రభాకర్, డివిజనల్ అధికారి గ్లోరియా, రెడ్ క్రాస్ అధ్యక్షుడు నారాయణ బట్టు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లుల మొత్తం 180.38 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com